77119



# పాపారావుకి పెళ్లయింది



బి.వి. జగన్మోహనరావ్

పాపారావుకి పెళ్ళీడు వచ్చేసింది.

నలుగురు ఆడపిల్లల తర్వాత పుట్టిన కయిక 'కొడుకు' కావడంతో ల్లిదండ్రులు అతన్ని కాస్త గారాబంగానే ంచారు.

దాంతో అతను మొద్దులాగో లేక ంగిరెడ్డులానో తయారవకుండా ద్ధిమంతుడే అయ్యాడు.

కూతుళ్ళందరి పెళ్ళిళ్ళు యిపోయాయి.

ఇక మిగిలింది పాపారావు ఒక్కడే.

నిజానికి — పాపారావు చదువు పూర్తికాగానే పెళ్ళి చేసేస్తామన్నారు.

కానీ పాపారావు ససేమిరా ఒప్పుకోలేదు.

ఉద్యోగం పురుష లక్షణం — ఉద్యోగం లేకుండా పెళ్ళేంటి అని వాదించాడు.

ఇది మంచి ఆలోచనే అయినా — త్వరగా కోడల్ని తెచ్చుకోవాలనేది పాపారావు తల్లిదండ్రులు రామనాథం, భ్రమరాంబల కోరిక. అందుకే కొడుక్కి ఎన్నో విధాల నచ్చజెప్పడానికి ప్రయత్నించారు.

ఫలితం లేకపోయింది.

పాపారావు మాత్రం తన నిర్ణయం మార్చుకోలేదు.

పాపారావుకి తల్లిదండ్రులంటే నిర్లక్ష్యం లేదు. గౌరవమే. కానీ రెండే రెండు విషయాల్లో తప్ప. అవేంటంటే—

ఒకటి — తనకి 'పాపారావు' అనే పేరు పెట్టడం. ఎవరో తన ముత్తాత పేరట అది. బొత్తిగా నచ్చకపోయినా ఏం చేస్తాడు, సరే అని అడ్జస్టయిపోయాడు.

రెండోది — పెళ్ళి చేసుకో పెళ్ళిచేసుకో అని వేధించడం.

మొదటిది ఎలాగూ తన చేయి దాటిపోయింది. రెండో విషయంలో అయినా తన మాట జరిగి తీరాలని నిర్ణయించుకున్నాడు.

తనకి ఉద్యోగం — అది కూడా ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవరకు పెళ్ళి నూసేలేదని తేల్చి చెప్పేశాడు.

కొడుకు నిర్ణయం విన్న తల్లిదండ్రులకి ఏం చేయాలో తెలీలేదు.

కనబడిన ప్రతి ఉద్యోగానికీ ప్రయత్నాలు మొదలుపెట్టాడు.

ప్రభుత్వ ఉద్యోగం రావడమంటే అదేమీ సినిమా టికెట్ దొరికినంత తేలిక కాదు కదా!

నానా తంటాలు పడుతున్నాడు.

ఎలా అయితేనేం పాపారావుకి ఉద్యోగం వచ్చింది.




ప్రభుత్వ ఉద్యోగంకాదు. ప్రయివేట్‌దే.

అనవసరంగా ఖాళీగా వుండడం దేనికని ఓ ఫ్రెండ్ సలహామీద జాయినయ్యాడు. అది కూడా చాలా పెద్ద కంపెనీ. దేశం మొత్తమ్మీద సది బ్రాంచ్‌లు కూడా వున్నాయి. ఈ ఉద్యోగం చేస్తూనే గవర్నమెంట్ ఉద్యోగం ప్రయత్నాలు చేయసాగాడు.

ఇక రామనాథం, భ్రమరాంబలు




తమ పాట మొదలుపెట్టారు.

ఉద్యోగం వచ్చింది కదా... బోల్డన్ని సంబంధాలు వస్తున్నాయి. ఇవిగో ఫోటోలు అంటూ ఓ డజను ఫోటోలు అతని ముందు పెట్టారు.

పాపారావుకి ఉద్యోగం వచ్చిందనే విషయం తెలుసుకున్న ఆడపిల్లల తండ్రులంతా వేట ప్రారంభించారు.

రామనాథం మాటేమోగానీ, భ్రమరాంబ ఆనందానికి అవధుల్లేకపోయాయి.

వాటిలో ఏదో ఒక సంబంధం స్థిరపడితే ఎంత బాగుండును?

ఎన్నో కలలు కొడుకు పెళ్ళిగురించి కనేస్తున్న ఆ తల్లిదండ్రులకు మళ్ళీ నిరాశే ఎదురయింది.

చిన్నపిల్లాడికి చెప్పినట్టు బుజ్జగిస్తూ, బతిమిలాడుతూ చెప్పినా పాపారావు ధోరణిలో మార్పులేదు.

పట్టువదలని విక్రమార్కుడిలా గవర్నమెంట్ ఉద్యోగానికి కావలసిన ప్రయత్నాలన్నీ చేస్తూనే ఉన్నాడు.

కనిపించిన ప్రతి ప్రకటనకూ అప్లికేషన్లు పెడుతున్నాడు.

పరీక్షలు రాస్తున్నాడు.

ఇంటర్‌వ్యూలకు వెళుతున్నాడు.

ఇప్పుడు పాపారావుకి ముప్పయ్యేళ్లొచ్చేశాయి.

రామనాథం, భ్రమరాంబలు కొడుకు ప్రవర్తనకి విసుగెత్తి నోరుమూసుకున్నారు.

'వాడిష్టం. పెళ్ళి చేసుకుంటే చేసుకుంటాడు. లేకపోతే లేదు. ఈ జన్మకి కోడల్ని చూసుకునే భాగ్యం లేదు అని సరిపెట్టుకుందాం' అని రాజీపడిపోయారు.

సరిగ్గా —

అలాంటి సమయంలో—

పాపారావుకి గవర్నమెంటు ఉద్యోగం వచ్చింది.

ఆనందం పట్టలేకపోయాడు పాపారావు.

తన నమ్మకానికీ, పట్టుదలకీ ఫలితం దక్కినందుకు సంబరపడిపోయాడు. పైగా రాష్ట్ర సచివాలయంలోనే అతనికి అపాయింట్‌మెంట్ రావడం మరింత

సంతోషం కలిగించింది. ఆ ఆనందంలో తల్లిదండ్రులతో "ఇక మీరు సంబంధాలుచూడొచ్చు. నేను పెళ్ళికి రెడీ" అని చెప్పేశాడు.

అంతే—

కొడుకు ఆ మాట ఎప్పుడు అంటాడా అని ఎదురుచూస్తున్న వాళ్ళు ఇక ఏ మాత్రం ఆలస్యం చేయదల్చుకోలేదు. మళ్ళీ పాపారావులో ఏం మార్పు వస్తుందో! పైగా వయసు కూడా దాటిపోతోంది.

కాని—

ఇప్పుడు తనకి అమ్మాయిని ఇవ్వ డానికి ఎవరూ ముందుకు రాకపోవడం చూసి ఆశ్చర్యపోయాడు.

తనకేం తక్కువ?

పెళ్ళికి అన్ని అర్హతలూ వున్నాయి. కాకపోతే వయసు కొంచెం పెళ్ళీడు దాటిందేమో! అంతే.

అయినా ఈ రోజుల్లో ఆలస్యంగా పెళ్ళిచేసుకుంటున్న వాళ్ళు ఎంతమందిలేరు?

కావడంలేదు.

మామూలు ప్రశ్నే అయినా ... అడిగేది — "మీ అబ్బాయి ఎక్క... ...నిచేస్తున్నాడు" అని.

జవాబు చెప్పగానే పెదవి విరిచేస్తున్నారు.

చక్కగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవాడికి పిల్లనివ్వడానికి భయపడతారెందుకు? అని ఆశ్చర్యపోయారు.




ఇన్నాళ్ళూ పాపారావుకి పిల్లనిస్తామంటూ వచ్చిన వాళ్ళ అమ్మాయిల్లో చాలామందికి పెళ్ళిళ్ళయిపోయాయి.

కొత్తగా సంబంధాలు చూడ్డం మొదలెట్టారు. అయితే పాపారావు విన రాలన్నీ విన్నాక నచ్చడంలేదు ఎవరూ.

పాపారావుకి ఇప్పుడేం తక్కువ.

సలక్షణమయిన గవర్నమెంటు ఉద్యోగం, కొద్దో గొప్పో అందం, మంచి గుణం అన్నీవున్నాయి.

మళ్ళీ సమస్య ఎదురయ్యేసరికి తలపట్టుక్కూర్చున్నారు పాపారావు తల్లిదండ్రులు.

నిజం చెప్పొద్దూ

ఇప్పుడు పాపారావుకి కూడా పెళ్ళి మీద ధ్యాస బాగా మళ్ళింది.

హాయిగా పెళ్ళి చేసుకుని కాపురం పెట్టాలని వుంది. అతని స్నేహితులందరికీ పెళ్ళిళ్ళయిపోయి ఇద్దరు, ముగ్గురు పిల్లల తండ్రులు కూడా అయిపోయారు.

ఇక మిగిలింది తనొక్కడే?

ఇంత కాలమూ బ్రహ్మచారిగా వుండడంవల్ల కాబోలు వెంటనే పెళ్ళి చేసుకోవాలనిపిస్తోంది.

ఒకప్పుడు రామనాథం భ్రమరాంబలు పడిన బాధ ఇప్పుడు పాపారావుకి పట్టుకుంది.

తన జీవితంలో ఇక మిగిలింది పెళ్ళొక్కటే. అదిప్పుడు ఇలా...?

కొడుకును చూస్తే తల్లిదండ్రులకు కోపం, బాధ కలుగుతున్నాయి.

వాడిలో లోపం ఏంటో, అవతలి వాళ్ళకి ఎందుకు నచ్చడంలేదో అర్థం

వాళ్ళ ఆశ్చర్యానికి జవాబు కూడా లభించింది. అతి త్వరలోనే.

"అవునండి. మా పిల్లను మీ అబ్బాయి కివ్వలేం. మీ అబ్బాయి చేస్తున్నది గవర్నమెంటు ఉద్యోగమే. కానీ అదెప్పుడు వూడుతుందో ఎవరికి తెలుసు. పైగా స్ట్రయిక్‌లు, అరెస్టులు, సస్పెన్షన్‌లు ఎక్కువ. మేము గౌరవంగా బతికేవాళ్ళం. మా అమ్మాయి కాపురం హాయిగా వుండాలంటే చక్కగా ఏ ప్రయివేట్ కంపెనీలోనో పని చేసేవాడికో, సొంతంగా బిజినెస్ వున్న వాడికో ఇచ్చి చేస్తే సుఖపడుతుంది" అని వివరంగా చెప్పేశాడు ఓ ఆడపిల్ల తండ్రి.

అది విన్న పాపారావు తల్లిదండ్రులు నిర్ఘాంతపోయారు.

ఇన్నాళ్ళూ వేధిస్తున్న ప్రశ్నకి సమాధానం దొరికినట్టయింది పాపారావుకి.

ఎలా ఇప్పుడు?

తను కోరుకున్న ఉద్యోగం దొరికింది.

కాని—

అదిప్పుడు తన పెళ్ళికి అడ్డుగోడయింది.

ఎలా?

ఆలోచించాడు.

బాగా ఆలోచించాడు.

వెంటనే తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు.

అంతే

మరో నాలుగు నెలల్లోనే నిరుద్యోగి పాపారావు పెళ్ళికుదిరింది.

సస్పెన్స్ సినిమాలో సస్పెన్స్ విడిపోయినట్టు హాయిగా గాలి పీల్చుకున్నారు పాపారావు తల్లిదండ్రులు.

* * *




(ఇది ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో రాసింది కాదని మనవి)

*